01ATP06F_01ATP06F.qxd 06-01-2025 PM 10:58 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 07 జనవరి 2025 పేజీలు : 04

వివిధ శాఖల సెక్రటరీలతో రాష్ట్ర ఆర్థిక మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ సమావేశం

వివిధ శాఖల సెక్రెటరీలతో సమీక్ష నిర్వహిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, డిసెంబర్ 6 ప్రభాతవార్త

వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో సోమవారం వివిధ శాఖల సెక్రటరీలతో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో నిధులు, ఇతర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల సెక్రటరీలు పాల్గొన్నారు.

కరువు బృందం జిల్లాలో పరిస్థితుల గురించి నిశితంగా పరిశీలించాలి

- రైతులకు జిల్లాలో జరిగిన పంట నష్టం గురించి అధికారులు స్పష్టంగా తెలియజేయాలి - కరువు బృందం పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన - వ్యవసాయ శాఖ అధికారులు కార్యాలయాలు వదిలి రైతుల పొలాల్లో చూడాలన్న సునీత

పంట పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో

మంగళవారం నుంచి శ్రీ సత్యసాయి జిల్లాలో కరువు బృందం పర్యటించనున్న నేపథ్యంలో రైతులు జిల్లాలో వాస్తవ పరిస్థితులను వెల్లడించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. కనగానపల్లి మండలం, ముత్తవకుంట్ల పంచాయితీ తల్లిమడుగుల గ్రామ సమీపంలో హంద్రీ-నీవా సాగునీటి ప్రధాన కాలువ పరిధిలో వందల ఎకరాలలో సాగుచేసిన వేరుశెనగ పంటను ఆమె పరిశీలించారు. రైతులు రామాంజినేయులు, తోగుంట సుబ్బయ్య, హరిజన సూర్యనారాయణ, నేసే సరస్వతి అనే రైతుల పొలాలలో వేరుశనగ పంటను పరిశీలించి పంటల వ్యాధుల విషయం గురించి ఆరాతీశారు. పంట పైకి బాగా పచ్చగా కనిపించినప్పటికీ లోపల వేరుశనగ కాయలు లేకపోవడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎందుకు ఎలాంటి పరిస్థితి ఉందన్నది వ్యవసాయశాఖ అధికారుల నడిగి పరిటాల సునీత ఆరా తీశారు. చలి ప్రభావం ఎక్కువగా ఉండటం నేపథ్యంలో.. పంటలపై తీవ్ర ప్రభావం పడుతోందని అభిప్రాయ పడ్డారు. మరోవైపు కంది పంటకు మచ్చ తెగుళ్లు వ్యాపి ంచి దిగుబడిపై ప్రభావం చూపుతోందని రైతులు అన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. రైతులు ఎన్నో వ్యయ ప్రయాసాలు కోర్చి పంటలు సాగు చేస్తున్నారని, ఇలాంటి సమయంలో దిగుబడి లేకపోవడం, అలాగే తెగుళ్లు వ్యాపించి రైతులు నష్టపోకూడదన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతమున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో కార్యాలయాలు వదిలి పంట పొలాలను పరిశీలించారు. అక్కడి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని అన్నారు. వేరుశనగ పంట పైకి పచ్చగా ఉన్నప్పటికీ లోపల వేళ్లలో వేరుశనగ కాయలు ఉత్పత్తి కావడం లేదన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎందుకు తగిన సూచనలు చేయలేదన్నారు. చలికాలంలో పంటలకు తగిన మందులు పిచికారి చేసినప్పటికీ మంచు ప్రభావం కారణంగా అది పని చేయకపోవచ్చని, ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు తగిన సూచనలు చేయాలన్నారు. రైతులు ఎక్కడ నష్టపోవడానికి వీలు లేదని వారు ఇప్పటికే అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మరోవైపు ఈ ఏడాది కరువు పరిస్థితుల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రస్తుతం కేంద్ర కరువు బృందం జిల్లాలో పర్యటిస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జిల్లాలో జరిగిన నష్టం గురించి కేంద్ర బృందానికి సరిగా వివరాలను అందించాలని ఇటు అధికారులకు రైతులకు సూచించారు. జిల్లాలో నష్టపోయిన ప్రతి ఎకరానికి తగిన పరిహారం అందాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పరిటాల సునీత అభిప్రాయ పడ్డారు. రైతులు అధికారులు అందుకు సంబంధించిన సరైన నివేదికను కేంద్ర కరువు బృందం ముందు ఉంచాలన్నారు.

పకడ్బందీగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం

- నాణ్యతగా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్

- రాబోయే రోజుల్లో ఎక్కువ సమస్యలు ఉన్న మండల కేంద్రాల్లో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

హాజరైన జిల్లా అధికారులు

శింగనమల, జనవరి 6 ప్రభాతవార్త

శింగనమల మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ శివనారయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, విఆర్ఓ ఎ.మలోలా, డిప్యూటీ కలెక్టర్ శిరీష, కేశవనాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 510 అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ విధంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, పిజిఆర్ఎస్‌ను జిల్లా కేంద్రంతోపాటు నియోజకవర్గ కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఎక్కువ సమస్యలు ఉన్న మండల కేంద్రాల్లో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఉదయం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని మధ్యాహ్నం ఆ నియోజకవర్గ కేంద్రంలో ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలు, పథకాల గురించి జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికిచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నార. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరిస్తున్న అర్జీల కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతివారం సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలకు ర్యాంకింగ్స్ ఇస్తున్నారన్నారు. అనంతపురం జిల్లా రెండు మూడు అంశాలలో తప్పా మిగిలిన అన్ని అంశాలలో రాష్ట్రస్థాయిలో 3 నుంచి 6వ స్థానంలో ఉండటం సంతోషకరమన్నారు. శింగనమల నియోజకవర్గంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలోభాగంగా అర్జీలను అందజేసేందుకు వచ్చే అర్జీ దారులతో అధికారులు మాట్లాడే తీరు బాగుండాలని, వారితో చక్కగా మాట్లాడి, సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్నారు. అర్జీలలో ఒకే ఫోన్ నెంబర్‌తో ఎక్కువ అర్జీలు మళ్లీ వస్తున్నాయని గుర్తించడం జ రిగిందన్నారు. అర్జీలను బాగా లోతుగా పరిశీలన చేయాలన్నారు. వాటికి నాణ్యమైన పరిష్కారం చూపించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు ఎ వరైనా తప్పు చేస్తే ఫిర్యాదులు చేస్తే వారిపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని, పారదర్శకమైన పరిపాలనలో మనం ఉన్నామని, అధికారులంతా పరిపూర్ణంగా పని చేయాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహించండం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో పరిష్కారం చేసిన అర్జీలను మళ్లీ పరిశీలిస్తున్నామని, వాటిని నాణ్యతగా పరిష్కరించాలన్నారు. సర్వే సెటిల్‌మెంట్ శాఖ పరిధిలో గ్రామ, మండల సర్వేయర్లు సక్రమంగా పని చేయాలని వారు సక్రమంగా పని చేస్తే సరిహద్దు సమస్యలు ఉండవన్నారు. గ్రామాల్లో శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని, క్షే త్రస్థాయి అధికారులు కష్టపడి పనిచేయాలని డిపిఓను ఆదేశించారు. పోలీసు, మున్సిపల్, పంచాయితీ రాజ్, హౌసింగ్ సమస్యలకు పరిష్కారం చూపించాలని పల్లె పండుగ కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు కావాలని రైతులు దరఖాస్తు చేసుకోవాలని, ఈ సేవను సకాలంలో పరిష్కరించాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబ సభ్యులను ఆర్థిక సాయం అందించడంతోపాటు మానవతా దృక్పథంతో వ ఆరి ఇంటికి వెళ్లి పరామర్శించాలని వారిని అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, జడ్పి సిఇఓ ఆర్.రామచంద్రారెడ్డి, సిపిఓ అశోక్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామ హేశ్వరమ్మ, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, హౌసింగ్ పిడి శైలజా, డ్వామా పిడి సలీమ్‌బాషా, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి వనజ అక్కమ్మ, డిపిసి వీరరాజు, హార్టికల్చర్ డిడి నరసింహరావు, ఏపి ఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఆర్డిసి ఆర్ఎం సుమంత్, డిపిఓ నాగరాజునాయుడు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి, తహశీల్దార్లు వాణిశ్రీ, పుణ్యవతి, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పిజిఆర్ఎస్‌లో వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 20, ప్రభాతవార్త

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) ద్వారా అందే అర్జీల పట్ల జవాబుదారీతనంతో ఉండాలని, ఎప్పటికప్పుడు నాణ్యతతో నిర్దేశిత సమయంలోగా అర్జీలను పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం పిజిఆర్ఎస్ లో వినతులను స్వీకరించే ముందు అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అనంతరం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డి ఆర్ ఓ విజయ సారధి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ తదితరులు పాల్గొన్నారు ఈరోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కు వచ్చిన అర్జీలు 215ప్రజల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. పలు రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులను ఉద్దేశించిమాటా కలెక్టర్ మాట్లాడుతూ, పిజిఆర్ఎస్ వినతులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నివ్వడమే కాకుండా ప్రతి వినతిని కూలంకుషంగా పరిశీలిస్తోందని, వినతుల పరిష్కారం లో అధికారులు నిర్లక్ష్యంగా ఉంటె చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతులకు సరైన , నాణ్యమైన సమాధానాలు రాయాలని, సమాధానం పంపే ముందు అర్జీదారుతో మాట్లాడాలని, అర్జీదారు సంతృప్తి చెందినట్లు సమాధానం ఉండాలని తెలిపారు. పని జరిగిన తర్వాతనే అర్జీ ను డిస్పోజ్ చేయాలనీ, తప్పుడు ఎండార్స్మెంట్ వేసినా, తప్పుడు ఫోన్ నెంబర్లను ఇచ్చినా , సంబంధం లేని సమాధానాలు ఇచ్చినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందరు ఆర్డీవోలు కుల సర్వే ఫిర్యాదుల నివేదిక డేటాను సమర్పించాలని సూచించారు. అన్ని కుల సర్వే ఫిర్యాదులను మీ జుళివీ, ళి, మరియు అధికారి లాగిన్‌లలో తనిఖీ చేయాలి. ఈరోజు సాయంత్రం అందిన అన్ని ఫిర్యాదులను క్లియర్ చేయాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమం ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం: మన జిల్లాలో సోమందేపల్లి మండలం నాగేనాయన చెరువు తాండా గ్రామం, తనకల్లు మండలం ముండ్ల వారి పల్లి తాండా గ్రామం మరియు గాండ్లపెంట మండలం తుమ్మల బైలు గ్రామం వంటి మూడు మండలాల్లో మూడు గ్రామాలు ఎంపిక చేయబడ్డాయి. జిల్లాలోని 18 విభాగాలలోని అన్ని హెచ్ఓడిలు రెండు వారాల్లో అంచనాల అవసరాల వివరాల నివేదికను సమర్పించాలి. అన్ని వ్యక్తిగత లబ్ధిదారుల డేటా మరియు కమ్యూనిటీలు లబ్ధిదారుల డేటాను శాఖల వారీగా సమర్పించాలి. ఎస్సీ ఉప కులాలు వారిగా ఉద్యోగస్తులు, ప్రభుత్వం ఆశించిన సంక్షేమ పథకాలు అమలు నివేదికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారుల ఆదేశించారు. సంక్రాంతి తర్వాత జిల్లాలో ఎస్సీ వన్ మాన్ కమిషన్ పర్యటన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి నరసయ్య, డ్వామా పిడి విజయప్రసాద్, ఎపిఎంఐపి సుదర్శన్, ల్యాండ్ సర్వే ఎడి విజయశాంతి భాయ్, ఎల్‌డిఎం రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, శివ రంగ ప్రసాద్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి ఈ మల్లికార్జునయ్య, డిఎం అండ్ హెచ్ ఓ, సైరాజ్ బేగం, ఐసిడిఎస్ అధికారి, వరలక్ష్మి, పశుసంవర్ధక శాఖ జెడి శుభ దాస్,డి సి హెచ్ ఓ తిపేంద్ర నాయక్, డీఈఓ , కృష్ణప్ప, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ అశ్వత్ నాయక్, సివిల్ సప్లై అధికారులు వంశీ కృష్ణారెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, మైనింగ్ అధికారి ,వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఎస్ ఈ పి ఆర్ మురళి మోహన్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఆర్ అండ్ బి ఎస్ ఈ సంజీవయ్య, ఆర్టీసీ జిఎం రవిచంద్ర, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, ఏడి హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్ కృష్ణయ్య, ఏపీ మార్క పేడ్ అధికారి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జె.సి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

- క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం క్రీడా పోటీలను నిర్వహిస్తాం

- క్రీడలకు, క్రీడాకారులకు జె.సి ఫ్యామిలీ పెద్దపీట వేస్తుంది - తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

బ్యాటింగ్ చేస్తూ టోల్నీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, జనవరి 6 ప్రభాతవార్త

తాడిపత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జె.సి క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సోమవారంనఅట్టహాసంగా ప్రారంభించారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా క్రీడా ప్రాంగణమంతా యువకులతో నిండిపోయింది. పెద్దఎత్తున నియోజకవర్గంలోని యువత హాజరై ఆనందంతో పరవశించిపోయారు. మొదట ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి బ్యాటింగ్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అదేవిధంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో మెలగాలని సూచించారు. గెలుపోటములు సర్వసాధారణమని ఎవరు గెలిచినా మన నియోజకవర్గం క్రీడాకారులేనని అది మనందరి గెలుపుగా భావించాలని హితవు పలికారు. పోటీలు ఆద్యంతం ఎమ్మెల్యే గ్రౌండ్‌లో యువతను పలకరిస్తూ ఉత్సాహపరుస్తూ గడిపారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జె.సి కుటుంబసభ్యులు జె.సి దివాకర్‌రెడ్డి, జె.సి ప్రభాకర్‌రెడ్డి, జె.సి ఉమారెడ్డి, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సతీమణి మౌనికారెడ్డి పాల్గొని వీక్షించారు. టోర్నమెంట్ తిలకించేందుకు ప్రేక్షకుల కోసం గ్రౌండ్‌నలుమూలల భారీ సేమియానా ఏర్పాటు చేశారు. వినోదం కోసం భారీ స్థాయిలో సౌండ్ బాక్స్ ఏర్పాటు చేశారు. ఐపిఎల్ మ్యాచ్‌లు తలపించేలా క్రీడాకారులు జెర్సీలు ధరించి పాల్గొన్నారు.

కళాశాల మైదానానికి పూర్వ వైభవం :

తాడిపత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానానికి ప్రస్తుతం జరుగుతున్న జె.సి క్రికెట్ టోర్నమెంట్‌తో పూర్వవైభవం సంతరించుకుందని సీనియర్ క్రీడాకారులు, యువత పలువురు ఆనందం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా నిర్వహణకు నోచుకోక గ్రౌండ్ చిన్నపాటి వర్షానికి కుంటను తలపించేది. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతూ నిధులు వెచ్చించి క్రీడామైదానానికి పూర్వ వైభవం తీసుకరావడానికి చర్యలు చేపట్టడం సంతోషించతగ్గ విషయం. గతంలో ఈ క్రీడామైదానంలో రాష్ట్రస్థాయి క్రీడల నిర్వహణ జరిగేది. మరలా రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించేలా అందుకు అనువుగా జూనియర్ కళాశాల మైదానాన్ని జె.సి అశ్మిత్‌రెడ్డి తీర్చిదిద్దారు. ఇదే ఆయనకునక్రీడల పట్ల వున్న అంకితభావం. ఆయన ఎప్పుడూ యువత చదువుతో పాటు క్రీడల్లో ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పేవారు. అందుకు అనుగుణంగా అధికారంలోకి వచ్చిన వెంటనే జూనియర్ కళాశాల మైదానంపై దృష్టి సారించి యువతకు క్రీడామైదానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇందుకు ఎమ్మెల్యేకు పలువురు యువత కృతజ్ఞతలు తెలిపారు.

భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జనవరి 6 ప్రభాతవార్త

జిల్లాలో ఎన్‌హెచ్-544డి, ఎన్‌హెచ్-67, ఎన్‌హెచ్-544 డిడి, ఎన్‌హెచ్-42, ఎన్‌హెచ్-150 ఏ జాతీయ రహదారులు, పవర్‌గ్రిడ్ కార్పోరేషన్, ఏపి ట్రాన్స్‌కో, జెన్‌కో ఏపిఐఐసి, రైల్వేస్, తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్‌హెచ్-544డి, ఎన్‌హెచ్-67, ఎన్‌హెచ్-544 డిడి, ఎన్‌హెచ్-42, ఎన్‌హెచ్-150 ఏ జాతీయ రహదారులు, పవర్‌గ్రిడ్ కార్పోరేషన్, ఏపి ట్రాన్స్‌కో, జెన్‌కో ఏపిఐఐసి, రైల్వేస్, తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌హెచ్-544డి, ఎన్‌హెచ్-67, ఎన్‌హెచ్-544 డిడి, ఎన్‌హెచ్-42, ఎన్‌హెచ్-150 ఏ జాతీయ రహదారులు, పవర్‌గ్రిడ్ కార్పోరేషన్, ఏపి ట్రాన్స్‌కో, జెన్‌కో ఏపిఐఐసి, రైల్వేస్, తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ పంపిణీ పనుల చేపట్టడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

భూసేకరణలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని, ఇందులో ఎలాంటి అలసత్వం వహించరాదన్నారు. ఏపిఐఐసి పార్కు ఏర్పాటు కోసంనఅవసరమైన స్థలాన్ని త్వరితగతిన గుర్తించాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, సర్వే ఏడి రూప్లనాయక్, ఎన్‌హెచ్ఐపిడి తరుణ్‌కుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్టు దేవప్రసాద్ మృతి

స్థలం గవిమఠానిది..

ఆదాయం గ్రామ పంచాయతీది..!

పిఏబిఆర్ కుడి కాలువకు నీటి వేగం తగ్గింది

అంతరించిపోతున్న పెద్దకాలువ

ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

4 →

ఆరోగ్యశ్రీ ప్రైవేటీకరణ వద్దు

- వైసీపీ ఇన్చార్జి దీపికా వేణురెడ్డి

హిందూపురం జనవరి 6 ప్రభాతవార్త

మాట్లాడుతున్న వైసిపి ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి

ఆరోగ్యశ్రీని ప్రైవేటీకరణ చేయవద్దని కూటమి ప్రభుత్వాన్ని హిందూపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక వేణు రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ జగనన్న సీఎంగా ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీని ఆరోగ్యంగా అమలు చేయడంతో పేదలకు మెరుగైన వైద్యం ఉచితంగా అందిందని గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో టిడిపి సారథంలోని కూటమి ప్రభుత్వం వచ్చాక ఆరోగ్యశ్రీ అధ్వానంగా తయారైందని విమర్శించారు. ఇప్పటికైనా పేదల ప్రాణాలతో చెలగాటమాడాలనుకునే ఆలోచనను మానుకోవాలని ఆమె సూచించారు.

బాధ్యతలు స్వీకరించిన ఆనంద్

విజయవాడలో ఘనంగా ప్రమాణ స్వీకారం

పదవీ ప్రమాణస్వీకారం దృశ్యం

హిందూపురం జనవరి 6 ప్రభాతవార్త

బాధ్యతలు తీసుకుంటున్న ఆనంద్

ఆంధ్రప్రదేశ్ వాల్మీకి కార్పొరేషన్ పాలకమండలి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం విజయవాడలోని బీసీ భవన్ లో సోమవారం ఘనంగా జరిగింది. హిందూపురానికి చెందిన ఆ పార్టీ రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి బేవినహళ్లి ఆనంద్ కుమార్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అదే విధంగా కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, మొత్తం 15 మంది డైరెక్టర్లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆనంద మాట్లాడుతూ ప్రభుత్వం తమపై ఉంచిన బాధ్యతలను నెరవేర్చి సంక్షేమ పొలాలను వాల్మీకి లకు మరింత అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తెలుగుదేశం ఆవిర్భావం నుంచి వాల్మీకులు పార్టీకి వెన్నంటే ఉన్నారని అన్నారు. సిఎం చంద్రబాబు, స్థానిక ఎమ్మెల్యే బాలయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఏపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

-ఎంఇఒలు జాన్‌రెడ్డప్ప, గోపాల్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభం

క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎంఇఒలు

గోరంట్ల, జనవరి 6 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ ఆవరణలో సోమవారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ యూనియన్ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారులు జాన్‌రెడ్డప్ప, గోపాల్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపిటిఎఫ్ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్ వెంకటనారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆదినారాయణలు యూనియన్ తరుపున ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారితో పాటు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గోపాల్, జైసింహారావు, రామచంద్రప్ప, సుధాకర్, రమణ, షకీర్, నాయక్, రామ్‌కుమార్, మంజప్ప, వెంకటేష్, బాలకృష్ణ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

దివ్య ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

హిందూపురం జనవరి 6 ప్రభాతవార్త

ఛారిటి పుస్తకాన్ని అందిస్తున్న వేణుగోపాలరావు

విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయి రెడ్డి తో దివ్య ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు భేటీ అయ్యారు. వి.హెచ్.పి ఆధ్వర్యంలో హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ విజయవాడలో నిర్వహించిన సందర్భంగా హాజరైన వేణుగోపాలరావు మర్యాద పూర్వకంగా నంద రెడ్డి సాయి రెడ్డి ని కలిసి దివ్య చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవలను వివరించారు. ఛారిటీ సేవలు అందరికీ స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

బాధితులకు వరం సీఎం సహాయనిధి

రూ. 19 లక్షల చెక్కులు పంపిణీ

చెక్కులు అందిస్తున్న శ్రీనివాసరావు

హిందూపురం జనవరి 6 ప్రభాతవార్త

ఆపదలో ఉన్న బాధితులకు సీఎం సహాయ నిధి ఒక వరం అని ఎమ్మెల్యే బాలకృష్ణ రాజకీయ కార్యదర్శి పావులూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. నియోజకవర్గంలో 16 మంది బాధితులకు రూ.19 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రమేష్, మండల కన్వీనర్ అశ్వర్థ నారాయణరెడ్డి, టిడిపి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పట్టాలు ప్రస్తుతం ఇవ్వడం లేదు

పెనుకొండ జనవరి 6 ప్రభాతవార్త

పట్టణంలో ఇంటి స్థలాలు ఇప్పిస్తామంటూ పలువురు దళారులు ప్రజలను మభ్యపెడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ కే శ్రీధర్ తెలిపారు. దళారుల ద్వారా తాసిల్దార్ కార్యాలయం నుండి ఎలాంటి పట్టాలు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని స్పష్టం చేశారు దళారుల మాటలకు ప్రజలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు పట్టణంలో ఎవరికి ఎలాంటి ఇంటి స్థలాలు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆయన తెలిపారు పట్టణంలోని మెడికల్ కాలేజీ సమీపంలో 668 సర్వే నంబర్ లో కొంతమంది మోసగాళ్లు దొంగ పట్టాలు సృష్టించి ఇస్తున్నారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు . పట్టణంలోని 262 263 264 228 సర్వే నంబర్లలో ఎన్టీఆర్ కాలనీ జగనన్న కాలనీ వంటి ప్రాంతాలలో ఇంటి స్థలాలు ఇప్పిస్తామని నమ్మించికొంతమంది వ్యక్తులు పేదల నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో అలాంటి వ్యక్తులు తిష్ట వేసి కార్యాలయంకు వచ్చే నిరుపేదలకు వల వెసి వేలాది రూపాయలు గుంజుతున్నట్లు తెలిసిందన్నారు అలాంటి వ్యక్తులు ను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే పట్టాలు పొజిషన్ సర్టిఫికెట్లు పొందిన పేదలు తమ పట్టాలను సరిచూసుకోవాలని ఆయన తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వాలని కృత నిశ్చయంతో ఉందని ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందిన వెంటనే ఇంటి స్థలాల పంపిణీ పై స్పష్టమైన ప్రకటన చేస్తామని ఆయన తెలిపారు.

బాల్యవివాహ రహిత ఆంధ్రనే లక్ష్యం

అమరాపురం జనవరి 6 ప్రభాతవార్త

కార్యక్రమ దృశ్యం

కిషోర వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని గుడిబండ ఏరియా సిడిపిఓ శాంతా లక్ష్మీ అన్నారు. ఉజ్వల ఆరోగ్యకరమైన సాధికారత దిశగా కిషోర్లు వేసే ప్రతి అడుగులో సమిష్టి కృషితో చేయూతనిద్దామని పిలుపు నిచ్చారు. అమరాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సమావేశ మందిరంలో కిషోర్ వికాసం మండల స్థాయి శిక్షకుల శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో రామారావు, ఎంఈఓ వెంకటరమణ నాయక్ హాజరయ్యారు.కిషోర్ వికాసం కార్యక్రమంలో ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఓ మంచి అవకాశం అని వారు పేర్కొన్నారు.11 నుండి 18 ఏళ్ల బాలికలకు విద్య ఆరోగ్యం భద్రత ఆర్థిక స్వలంబనను మెరుగుపరచడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ప్రతి గ్రామంలో బడి బయట ఉన్న బడి ఈడు పిల్లలు 11 నుండి 14 వయస్సు కలిగిన వారు మరియు 15 నుండి 18 వయస్సు కలిగిన వారు కిషోర్ బాల బాలికల సంఘాలను గుర్తించి ఫైవ్ మోడల్స్ పై అవగాహన కల్పించడం తోపాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు సిడిపిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కమలమ్మ, డిసిపియు కౌన్సిలర్ శివలత, లీడర్ నాగమణి, జిఎంఎస్ కె జయలక్ష్మి ,ఏఎన్ఎం ఆదిలక్ష్మి మండలంలోని అంగన్వాడీ టీచర్లు,సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, ప్రతి హై స్కూల్ నుండి ఒక ఉపాధ్యాయుడు వంతున పాల్గొన్నారు.

టిడిపి నేతలపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌కు వైసిపి వినతి

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, జనవరి 6 ప్రభాతవార్త

పంచాయతీ నిధులు స్వాహా చేసిన టిడిపి నేతలపై చర్యలు తీసుకోవాలని మండల వైసిపి నాయకులు సోమవారం తహశీల్దార్ యూనిస్‌బాబుకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిలమత్తూరు పంచాయతీ నిధులు టిడిపి నేతలు స్వాహా చేసిన విషయంపై సమగ్ర విచారణ జరపాలని వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికవేణురెడ్డి సూచనల మేరకు తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల కాలంలోనే చిలమత్తూరు పంచాయతీలో దాదాపు 60 లక్షల రూపాయల మేర పంచాయతీ నిధులు డ్రా చేశారని పంచాయతీల్లోని గ్రామాల్లో అభివృద్ధి పనుల పేరిట నిధులను దుర్వినియోగం చేసినట్లు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. వీటిపై సమగ్రంగా విచారణ చేపట్టాలన్నారు. టిడిపి నేతలు ఇష్టానుసారంగా బిల్లులు మంజూరు చేయించుకోవడం అవసరమైన నిధుల కంటే అధికంగా బిల్లులు పెట్టించుకోవడం ముమ్మాటికి అధికార దుర్వినియోగమే నన్నారు. కావునా చేయని పనులకు బిల్లులు చేయించుకున్న టిడిపి నేతలపై చర్యలు తీసుకోవాలని వారు తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రామకృష్ణారెడ్డి, అశ్వత్థప్ప, నాగభూషణ్ రెడ్డి, తిప్పన్న, శివారెడ్డి, భాస్కర్, సూరి, ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించండి

ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న దృశ్యం

గోరంట్ల, జనవరి 6 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఫైరోజాబేగమ్ కొండాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ గది, ల్యాబ్ రూమ్, డెలివరీ రూమ్‌ను, ఓపి రిజిస్టర్‌ను పరిశీలించి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల రిజిస్టర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఓపి సేవలపైన తగు సూచనలు సలహాలు అందించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని తెలియచేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వున్నటువంటి వానవోలులో ఫించన్ వెరిఫికేషన్ జరుగుతుండగా ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర పరిధిలో వున్న అన్ని గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులైన డాక్టర్ మాధవితో పాటు క్షేత్రస్థాయి సిబ్బందికి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాబాఫకృద్దీన్, సీనియర్ అసిస్టెంట్, కొండాపురం ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ మాధవి, సిహెచ్ఓ నీలవేణి, ల్యాబ్ టెక్నీషియన్ భారతి, హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మీపతి, స్టాఫ్ నర్సు భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరి

గుమ్మఘట్ట, జనవరి 06 ప్రభాతవార్త:

రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై ఈశ్వరయ్య తెలిపారు. సోమవారం స్థానిక మండల కేంద్రంలోని వాహనాల తనిఖీలో భాగంగా ప్రతి వాహనాన్ని క్షుణంగా పరిశీలించి ద్విచక్ర వాహనాలు హెల్మెంట్లు ధరించి, ఆర్‌సి, ఇన్సూరెన్స్, లైసెన్సు ఉండాలని, ఇద్దరు మాత్రమే ప్రయాణించాలని, ఆటోలలో పరిమితిమి మించి ప్రయాణించినట్లైతే తగిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. హెల్మెంట్లు ధరించని ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు విధించారు. అధిక ప్రయాణికులతో తరలించే ఆటోలకు కూడా జరిమానాలు విధించారు. మండల పరిధిలోని ప్రయాణించే వాహనాలన్ని కూడా పరిశీలించి తనిఖీ చేశారు. వాహనదారులతో మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రోడ్డు రవాణా భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, లేనియడల కఠిన మైన చర్యలు తీసుకొనబడునని ఎస్సై ఈశ్వరయ్య తెలిపారు.

కిశోర బాలికల వికాసం పై శిక్షణ కార్యక్రమం

- పెరుగుదల వికాసంలో వచ్చే మార్పులపై అవగాహన



కిషోర్ వికాసం శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నటరాజ్.

కొత్తచెరువు జనవరి 6 (ప్రభాతవార్త)

కిషోర బాలికలు వారి జీవితంలో ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం చక్కటి విద్యతో పాటు జీవన నైపుణ్యాల ను అవగాహన చేసుకోవాలని ఎంపీడీవో నటరాజ్ పేర్కొన్నారు. మండల స్థాయిలో ఐ సి డి ఎస్ పి డి సుధా వరలక్ష్మి ఆదేశాల మేరకు సోమవారం కొత్తచెరువు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు సచివాలయ మహిళా పోలీసులు, అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు టీచర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమంను ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత ఆధ్వర్యంలో కిషోర్ వికాసం పై శిక్షణ నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిడిపిఓ గాయత్రి ఎంపీడీవో నటరాజ్, తహసిల్దార్ నీలకంఠారెడ్డి, సీఐ ఇందిర ఐసిఎస్ అధికారులు మురళి,గాయత్రి హెచ్ఎం చలపతి హాజరయ్యారు ఈ శిక్షణ తరగతులు ఉద్దేశించి సిడిపిఓ గాయత్రి మాట్లాడుతూ . ఈ కిషోర్ వికాసంలో బాలల పైన లైంగిక దాడులు ,బాల్యవివాహాలు ,వ్యక్తిగత పరిశుభ్రత గురించి విద్య యొక్క ఆవశ్యకత ప్రాముఖ్యత గురించి వివరించారు సూపర్వైజర్ పుష్పలత మాట్లాడుతూ కిషోర్ వికాసం మండల స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు దీన్ని తీసుకెళ్లాల్సిన బాధ్యత మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖకు మాత్రమే కాదు వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ రాజ్ శాఖ, స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులతో కలిసి నిర్వహించాలన్నారు.

పాలిటెక్నిక్ కాలేజ్ లో నైపుణ్య శిక్షణ

శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులు

ధర్మవరం రూరల్ జనవరి 6 ప్రభాతవార్త

ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం నిరుద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఇస్తున్న ఉచిత శిక్షణ విజయవంతంగా పూర్తి చేశారని కళాశాల ప్రిన్సిపల్ జీవి సురేష్ బాబు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి అవకాశంలో ప్రధాన భూమిక సమాచారం మార్పిడి పోషిస్తుందని దీనిని ఉన్నత అస్ క్స్ శిక్షణ ద్వారా విజయవంతంగా పూర్తి చేసిన నిరుద్యోగ యువకులను ఆయన అభినందించారు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ద్వారా పాలిటెక్నిక్ కళాశాలలో 15 రోజులపాటు శిక్షణ పొందిన విద్యార్థులు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కోర్సును పూర్తిచేసిన దానికి ప్రధాన కారణం స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మరియు కోర్స్ ట్రైనర్ భాగ్యశ్రీ ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బాలస్వామి కళాశాల స్కిల్ హబ్ ట్రైనర్ జస్నిత్ రాజ్, సుమల్, తదితరులు పాల్గొన్నారు.

నిజాన్ని నిర్భయంగా రాసేదే వార్త

- వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జడ్పిటిసి

వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్పిటిసి

అగళి, జనవరి 6 ప్రభాతవార్త

నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తోంది వార్త దినపత్రిక అని వార్త క్యాలెండర్‌ను జడ్పిటిసి ఉమేష్ ఆవిష్కరణ అనంతరం తెలిపారు. వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన అనంతరం జడ్పిటిసి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణకు వార్త ఎనలేని సేవలు అందించిందని ఎక్కడ ప్రజా సమస్యలు ఉంటే అక్కడ వార్త వాలిపోతుందని, రాబోవు రోజుల్లో మరింతగా వార్త పత్రిక పురోగాభివృద్ధి చెందాలని జడ్పిటిసి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నరసింహయ్య, టిడిపి ప్రధాన కార్యదర్శి జయరామ్, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్, రంగనాథప్ప, కనిమప్ప, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు

అయ్యప్పస్వాములకు విరాళం

విరాళం అందిస్తున్న జడ్పిటిసి

అగళి, జనవరి 6 ప్రభాతవార్త

అగళి మండల కేంద్రంలో అయ్యప్ప మాలలు ధరించిన స్వాములకు జడ్పిటిసి ఉమేష్ 5001 రూపాయి అందజేశారు. అయ్యప్పస్వాములు మాలలు ధరించి 41 రోజులు స్వామికి పూజలు నిర్వహించారని, భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామి భక్తి మండలిని నడిపిస్తున్నారని, అయ్యప్పస్వామి శబరిమలై యాత్ర విజయవంతం కావాలని జడ్పిటిసి ఉమేష్ ఆకాంక్షించారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

చిలమత్తూరు, జనవరి 6 ప్రభాతవార్త

చిలమత్తూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సోమవారం ఎస్ఎఫ్ఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సాయిరాం మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని దశల వారిగా పోరాటాలు నిర్వహించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభించిందన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో భోజనాన్ని వండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రాబోవు రోజుల్లో కూడా ఇదేవిధంగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు విజయ్ చరణ్, దర్శన్, పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

కిశోర వికాసంతో బాలికలకు మంచి జరుగుతుంది

సమావేశానికి హాజరైన అంగన్వాడీలు, ఏఎన్ఎంలు మహిళా పోలీస్లు (ఇన్‌సెట్లో) సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ సరస్వతి

బత్తలపల్లి, జనవరి 6 ప్రభాతవార్త

ప్రతి బాలిక భవిష్యత్తుకు కిశోర వికాసం ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఐసీడీఎస్ బత్తలపల్లి ప్రాజెక్టులో కిశోర్ వికాసం శిక్షణా కార్యక్రమాన్ని సీడీపీఓ సరస్వతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీడీఓ నరసింహనాయుడు. ఈఓఆర్డీ క్రిష్టప్ప, ఏట శ్రీనివాసులు, ఎంఈఓలు చాముండేశ్వరి. సుధాకర్ నాయక్, వెలుగు ఏపీఎం సుదర్శన్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిశోర్‌ఖి వికాసం అనే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం గ్రామంలోని అందరికీ తెలియజేసి, ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. కిశోరి వికాసం కమిటిల ద్వారా పూర్తి అవగాహన తెచ్చినయడల మంచి ఫలితాలను సాదిస్తామన్నారు. దీంతో బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వాలంబను మెరుగుపరచడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గ్రామంలో జరిగే బాల్య వివాహాలు తగ్గించి వారిని చదువు దిశగా నడిపించడానికి ప్రతి గ్రామంలో మహిళా పోలీస్ కన్వీనర్గా కిషోర్ బాలికల కమిటీలను వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు చంద్రమ్మ, దేవమణి, లలితమ్మ, రాజేశ్వరి లతో పాటు అంగన్ వాడి వర్కర్లు, ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు డిజిటల్ అసిస్టెంట్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం నియోజకవర్గ తుది ఓటర్ జాబితాను విడుదల చేసిన ఆర్డిఓ

ధర్మవరం రూరల్ జనవరి 6 ప్రభాతవార్త

ఓటర్ల జాబితాను తెలుపుతున్న ఆర్టీవో మహేష్

ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం, ధర్మవరం రూరల్, తాడిమర్రి, బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల నియోజవర్గ ఓటర్ల తుది జాబితా ఆర్డీవో మహేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గంలో తుది ఓటరు జాబితా లో మొత్తం పురుషులు 1,22,028 ఓటర్లుగా, స్త్రీలు 1,24,247 ఓటర్లుగా, థర్డ్ జెండర్ 20 ఓటర్లుగా మొత్తం 2,46,295 ఓటర్లుగా నమోదు కావడం జరిగిందని ఆయన తెలిపారు. మండలాల వారిగా వెళితే ధర్మవరం పట్టణం లో పురుషులు 52,053 ఓటర్లు, స్త్రీలు 53,524 ఓటర్లు, ఇతరులు 14 వెరసి 1, 05,591 మంది ఓటర్లు కలరని, ధర్మవరం రూరల్ పరిధిలో పురుషులు 17,280 ఓటర్లు, స్త్రీలు 17,395 ఓటర్లు, ఇతరులు ఒకటి వెరసి 34,676 మంది ఓటర్లు, తాడిమర్రి మండలంలో పురుషులు 12,857 ఓటర్లు, స్త్రీలు 12,756 ఓటర్లు, ఇతరులు ఒకటి కలుపుకొని మొత్తం 25,614 మంది ఓటర్లు, ముదిగుబ్బ మండలంలో పురుషులు 23,691 ఓటర్లు, స్త్రీలు 24, 021 మంది ఓటర్లు, ఇతరులు 1 కలిపి 47,713 మంది, బత్తలపల్లి మండలంలో పురుషులు 16,147 మంది ఓటర్లు, స్త్రీలు 16, 551 మంది ఓటర్లు ఇతరులు మూడు కలిపి 32,701 మంది ఓటర్లు కలరని తెలిపారు. మొత్తం నాలుగు మండలాలలో ఓటర్లు 2, 46,295 మంది ఓటర్లు ఉన్నారని ఆర్డీవో తెలిపారు.

పి ఆర్ టి యు క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓలు

కనగానపల్లి జనవరి 6 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పి ఆర్ టి యు ముందుంటుందని మండల శాఖ అధ్యక్షులు ఎస్వీ రంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయం నందు సోమవారం పి ఆర్ టి యు మండల అధ్యక్షులు ఎస్వి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎంఈఓ లు కే. అరుణమ్మ, శ్రీదేవిల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి చలపతి, మండల నాయకులు చాంద్ బాషా, విజయలక్ష్మి, శివ శంకర్ రెడ్డి, ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు

అభివృద్ధికి కేరాఫ్ తెలుగుదేశం పార్టీ

బుక్కపట్నం జనవరి 6 ప్రభాతవార్త

సెల్ఫీ ద్వారా అభివృద్ధిని చూపెడుతున్న సామకోటి ఆదినారాయణ

పుట్టపర్తి నియోజకవ బుక్క పట్నం మండల కేంద్రంలో పరిగిరి వెంకటేశ్వర స్వామి పురాతన దేవాలయానికి నూతనంగా నిర్మిస్తున్నటువంటి రోడ్డు తెలుగు దేశం ప్రభుత్వం గతంలో ఎవరు కూడా ఈ రోడ్డును గత ప్రభుత్వంలో పట్టించుకోనీ దాఖలు లేవు, అయితే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఆరు నెలల్లోనే ప్రియతమ మాజీ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ పల్లె రఘునాథ్ రెడ్డి మరియు పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి గారు వీరి చోరవతో నూతనంగా సిమెంట్ రోడ్డును

డా.పతికి రమేష్ నారాయణకు శరత్ సాహితీ కళాస్రవంతి రజతోత్సవ విశిష్ట సాహితీ పురస్కారం

అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో

నగరానికి చెందిన ప్రముఖ రచయిత, అనువాదకులు, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పతికి రమేష్ నారాయణకు కరీంనగర్‌లో శరత్‌సాహితీ స్రవంతి రజతోత్సవ విశిష్ట పురస్కారం లభించింది. డాక్టర్ పతికి రమేష్ నారాయణ అనువదించిన అవ్వ కావ్యానికి ఆంగ్ల అనువాదం ది మదర్ పుస్తకానికి ఈ అవార్డు లభించింది. కరీంనగర్‌లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలిదండ్ల నిత్యానందరావు, కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య భట్టు సత్య నారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో రమేష్ నారాయణ అనువాదాల గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రత్యేకంగా అభినందనలు తెలిపి ఈ అవార్డుకు ఆయన ఆంగ్ల అనువాదం చేసిన ది మదర్ ప్రాసస్త్యాన్ని కొనియాడారు. రమేష్ నారాయణకు విశిష్ట అవార్డు దక్కడం పట్ల శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, యూనివర్సిటీల విభాగం రాష్ట్ర కన్వీనర్ డా.బత్తల అశోక్‌కుమార్, ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ అధినేత సుంకర రమేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

: డా.పతికి రమేష్ నారాయణకు పురస్కారం అందజేస్తున్న దృశ్యం

జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించండి

శింగనమల, జనవరి 6 ప్రభాతవార్త

జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని, ఈ నెల 8వ తేదిన జిల్లాలో పర్యటించనున్న కేంద్ర కరువు బృందం అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించేలా ఊడాలని ఎకరాకు 30వేలు నష్ట పరిహారం, పంట రుణాలను రద్దు చేసి తక్షణ కరువు సహాయక చర్యలు చేపట్టాలని, సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో నిర్వహించినప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌కు సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ.. జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, దశాబ్దాల నుంచి రైతులు వరుస కరువులతో అష్టకష్టాలు పడుతున్నారన్నారు. 2024 ఖరీఫ్‌లో పంటలు సాగు చేయగా పంట కీలక దశలో వర్షాలు రాకపోవడం వల్ల లక్షలాది ఎకరాల్లో పంట రైతులు నష్టపోయారని, కావున జిల్లాలోని 31 మండలాల్లో పూర్తిగా కరువు ఏర్పడిందన్నారు. కేవలం ప్రభుత్వం 7 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించి మిగతా మండలాలను అన్యాయం చేశారన్నారు. కావున వెంటనే ప్రభుత్వం అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, మండల కార్యదర్శి మధు, నారప్ప, భయన్న, బండి వెంకటరాముడు, శ్రీనివాసులు, చెన్నప్ప, తాతయ్య, రామాంజినేయులు, ఆదెన్న, సుంకన్న, చికెన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ రైతు సంఘం నేతలు

శింగనమల క్రాస్ వద్ద ప్రజా రవాణా ఆగేలా చర్యలు

శింగనమల, జనవరి 6 ప్రభాతవార్త

ఎన్ఎస్ 544డి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా శింగనమల క్రాస్ వద్ద బస్‌స్టాప్ ఏర్పాటు చేసే విషయమై సోమవారం స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తదితరులు శింగనమల క్రాస్ మరువకొమ్మను పరిశీలించారు. ఇందులో భాగంగా ఎన్‌హెచ్ 544డి జాతీయ రహదారి పనులు ఎలా చేపడుతున్నారు, సమస్య ఏమిటి తదితర వివరాలను, అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ.. శింగనమల క్రాస్ వద్ద ప్రజా రవాణా ఆగేలా చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని ఆదేశిం చారు. ఎన్‌హెచ్ 544డి జాతీయ రహదారిలో శింగనమల క్రాస్ వద్ద కేవలం ప్రజా రవాణా (ఓన్లీఫర్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్) కోసమని బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడ బస్టాఫ్ ఏర్పాటు కోసమై ఉన్న అవకాశాలను ఉన్నతాధికారులతో మాట్లాడడం జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. శింనమగల క్రాస్ వద్ద ఎన్‌హెచ్ 544డి జాతీయ రహదారిని పిల్లలు, పెద్దలు దాటాలంటే ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక్కడ బస్టాఫ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఆర్డిఓ కేశవ నాయుడు, ఎన్‌హెచ్ఎఐ పిడి తరుణ్‌కుమార్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

డిగ్రీ 3వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

అనంతపురం అర్బన్, జనవరి 6 ప్రభాతవార్త

స్థానిక కెఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ బాలికల కళాశాల (స్వతంత్ర్య ప్రతిపత్తి) ఆధ్వర్యంలో నిర్వహించిన మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను ప్రిన్సిపాల్ డాక్టర్ కేసి సత్యలత సోమవారం విడుదల చేశారు. మొత్తం 438 మంది పరీక్ష రాయగా 390 మంది ఉత్తీర్ణత (89.04 శాతం) చెందారు. బిఏ (ఆనర్స)లో 85 మందికిగాను 78 మంది, బికాం (ఆనర్స్)లో 124 మందికిగాను 118 మంది, బిఎస్సీ (ఆనర్స్)లో 229 మందికిగాను 194 మంది, ఉత్తీర్ణత చెందారు. ఫలితాలు బుధవారం నుంచి కళాశాల వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. రీ వాల్యూషన్ పర్సనల్ వెరిఫికేషన్‌కు సంబంధించి ఈ నెల 19లోపు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఒక్కోపేపర్‌కు 300లు చెల్లించాల్సి ఉంటుంది. కాలేజీ టాపర్స్‌గా (1) బోయ సృజన (కెమిస్ట్రీ) 9.15, (2) కవితాకర్ సుష్మ(మ్యాథమెటిక్స్) 9.08, (3) సంపంగి చందన (మ్యాథమెటిక్స్) 9.06 నిలవడం జరిగింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి రంగయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ హెచ్. శివశంకర్, సూపరింటెండెంట్ బి.రామసుబ్బమ్మ, రామాంజి నేయులు, రామలింగారెడ్డి, షఫీ, బి.రామకృష్ణ, అంజన రెడ్డి, రేణుక, తిమ్మారెడ్డి, ఆదినా రాయణ, రమణనాయుడు, మాధురి, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కమిత్కర్ సుష్మ

సంపంగి చందన

బాలికల్లో ఉన్నత విద్య ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేద్దాం - సిడిపిఓ రాధిక

నంబులపూలకుంట, జనవరి 6 ప్రభాతవార్త

ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషి చేయాలని సిడిపిఓ రాధిక పేర్కొన్నారు. స్థానిక బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన కిశోరి వికాసం కార్యక్రమంతో ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగు పరచడానికి ఓ మంచి అవకాశమన్నారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా, సమగ్రాభివృద్ధి సొంతం చేసుకునేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూత నివ్వనున్నట్లు వివరించారు. 11-18 ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడం ఈ కార్యక్రమ లక్ష్యమని సిడిపిఓ రాధిక సూచించారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం నుంచి విచ్చేసిన ప్రొటెక్షన్ ఆఫీసర్ నాగలక్ష్మి మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతోపాటు, సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు వెల్లడించారు. కిషోరి బాలికల ఆరోగ్యం, పోషణ, రుతు పుభ్రత, టీనేజ్, గర్భవతులు గురించి వివరించారు. మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాలు, ప్రపంచానికి సవాళ్లుగా నిలుస్తున్నాయన్నారు. వీటిని అరికట్టడానికి నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమం అసిస్టెంట్ ఏఎన్ ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిడిపిఓ రాధిక

చిన్నంపల్లి పంచాయితీలోని కాలనీలో విద్యుత్ లైట్స్ ఏర్పాటు - గ్రామ సర్పంచ్ శివశంకర్

అనంతపురం రూరల్,జనవరి06ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామ పంచాయితీలోని మల్లయ్య కాలనీ, అన్నేఫేర్రర్ కాలనీ, బిసి కాలనీ,సంతోష నగర్‌లకు విద్యుత్ లైట్స్ పంపిణీ చేయడం జరుగుతుందని సర్పంచ్ శివశంకర్ తెలిపారు. సోమవారం పంచాయితీలోని మల్లయ్య కాలనీ,అన్నేఫేర్రర్ కాలనీ, బిసి కాలనీ ,సంతోష నగర్, పరిటాల రవీంద్ర నగర్‌లో కొంత కాలంగా విద్యుత్ లైట్స్ పడకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతు ండంతో ఆయన నూతన లైట్స్ ఏర్పాటుకు శ్రీకారం చూట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పంచాయితీ లోని ఏ కాలనీలో విద్యుత్ లైట్స్ లేక కాలనీ ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఆమె ఆదేశాల మేరకు పలు కాలనీలో నూతన విద్యుత్ లైట్స్‌ను ఏర్పాటు చేసి కాలనీల ప్రజలు ఎవరు విద్యుత్ లైట్స్ లేకుండా ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.మేము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామంలోని కాలనీలో డ్రైనేజీ కాలువలు,సిసి రోడ్లు,కల్వర్టుతో పాటు అనేక అభివృ ద్ధి కార్యక్రమాలు నిర్వహించి పంచాయితీని ఎంతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. పంచాయితీలోని సమస్యలను ఎప్పటికి అప్పుడు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకపోతూ ఎమ్మెల్యే ఆదేశాలతో ఒక్కొక్కటిగా పనులు చేస్తు ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే సహయ సహకరాలతో పంచాయితీని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రవీణ్,కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పలు కాలనీల్లో విద్యుత్ లైట్స్‌ను అందిస్తున్న సర్పంచ్ శివశంకర్

గుమ్మేపల్లి పంచాయితీ అభివృద్ధికి నిధులు ఇవ్వండి - గ్రామ పంచాయితీ సర్పంచు డేగల లలితమ్మ

శింగనమల, జనవరి 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మేపల్లి పంచాయితీ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని సోమవారం మండల కేంద్రంలో జరిగిన నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌కు గుమ్మేపల్లి సర్పంచు డేగల లలితమ్మ, అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణ మూర్తి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుమ్మేపల్లి పంచాయితీలో ప్రధానంగా సిమెంట్‌రోడ్లు, డ్రైనేజీ తాగునీటి కోసం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని, ఏకుల నాగేపల్లి గ్రామంలో స్మశాన వాటికకు సిమెంట్ రోడ్లు నిర్మించాలని, కల్వర్టులు పూర్తిగా దెబ్బతిన్నాయని, వాటిని నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని వారు కోరారు.

జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డేగల కృష్ణమూర్తి

శింగనమల గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

శింగనమల, జనవరి 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శింగనమల గ్రంథాలయంను సోమవారం జిల్లా ఆడిట్ అధికారి ఇందిరా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాల యంలో పుస్తకాలు, గ్రంథాలయ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శింగనమల గ్రంథాలయ అధికారి బి.కృష్ణ పాల్గొన్నారు.

రికార్డులను తనిఖీ చేస్తున్న దృశ్యం

హెచ్ఎం సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 6 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం 2025 నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీలను సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్‌బాబు ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు తమ బాధ్యతలకు సంబంధించిన వివిధ రోజు వారి కార్యక్రమాలను, ప్రతి రోజు పాఠశాలలో నిర్వహించవలసిన వివిధ విద్యా కార్యక్రమాల నమోదుకు, అదే విధంగా ప్రదానోపాధ్యాయుల విధులు, బాధ్యతలు సూచిస్తూ అనేక వివరాలను నమోదు చేసుకొనే వీలుగా చక్కగా ఈ దైనందినిను ప్రధానో పా ధ్యాయ సంఘం రూపొందించిందని సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు జయ రామిరెడ్డి, బాలమురళీ కృష్ణ తెలిపారు. ప్రభుత్వం రూపొ ందించిన విద్యా కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయుటలో ప్రధానో పాధ్యాయులు సహకరించాలని, అదే విధంగా అనంతపురం జిల్లాకు విద్యా ప్రగతిలో ముందు స్థానంలో ఉంచేలా కృషి చేయాలని డిఇఓ ప్రధానో పాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డివిజన్ ఉప వి ద్యాశాఖాధికారి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయ సంఘ కోశాధికారి లింగ నాయక్, భాస్కర్‌నారాయణ, మధుసూధన్‌రెడ్డి, జగన్మోహన్, భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న డీఈఓ ఎం.ప్రసాద్‌బాబు

సీనియర్ జర్నలిస్ట్ అక్బర్ ద్విచక్ర వాహనం ధ్వంసం - జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

అనంతపురం, జనవరి 6, ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో గడిచిన 30 సంవత్సరాలుగా వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసి, ప్రస్తుతం ఆంధ్రప్రభ బ్యూరో ఇన్చార్జిగా పని చేస్తున్న అక్బర్ ద్విచక్ర వాహనంపై గుర్తు తెలియని దుండగులు దాడి చేసి ధ్వంసం చేశారు. ఆదివారం అర్ధరాత్రి వరకు కాపుకాసి అందరూ నిద్రపోయే సమయంలో హీరో హోండా ద్విచక్ర వాహనాన్ని కిందకు పడేసి, దాని మీద రాళ్లు వేసి పగలగొట్టారు. వాహనం మీద ఎక్కి నాట్యం చేస్తూ మరో వ్యక్తి సెల్ ఫోన్ ద్వారా వీడియో తీశాడు. గడిచిన రెండు రోజులుగా అనంతపురం నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ వ్యవహారాలు, అధికార పార్టీ పేరుతో దందాలపై ఆంధ్రప్రభలో కథనాలు వెలువడ్డాయి. వాస్తవాలను సమీక్షించుకొని నియోజకవర్గంలో పరిస్థితిని చక్కదిద్దుకోవల్సిన పోయి, జర్నలిస్టులు వార్తలు రాస్తే అంతు చూస్తామని రీతిలో హెచ్చరించే విధంగా వాహనాన్ని ధ్వంసం చేశారు. దీన్ని ప్రజాస్వామ్యవాదులు ఖండించాల్సిన అవసరం ఉంది.ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్, రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు, ప్రజాభూమి అనంతపురం యూనిట్ ఎడిటర్ కేపీ.కుమార్, బ్యూరో ఇన్చార్జ్ రాజా హున్నూర్, పలువురు పాత్రి కేయ మిత్రులు, ఎలక్ట్రానిక్ మీడియా వీడియో జర్నలిస్టులు, విలేకరులు ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. పాత్రికేయులపై దాడులకు పాల్పడం అనైతిక మని, ప్రజాస్వామ్య విరుద్ధంగా ప్రవర్తించి పత్రిక స్వేచ్ఛకు భంగం కలగజేయడం సరైన పద్ధతి కాదని వారు పేర్కొన్నారు. నిందితులను గుర్తించి తక్షణం శిక్షించాలని డిమాండ్ చేశారు. పత్రికల్లో వస్తున్న కథనాలపై పార్టీకి సంబంధించిన వ్యక్తులు వాహనం ధ్వంసం చేసి, ఒక హెచ్చరికగా ఈ ఘటనకు పాల్పడి ఉంటారన్న అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు బాధితుడు బాధితు జర్నలిస్ట్ అక్బర్, జర్నలిస్టులు పయ్యావుల ప్రవీణ్ కెపి కుమార్, తదితరులతో కలిసి సోమవారం పోలీసు లకు ఫిర్యాదు చేయడం జరిగింది. కాగా ఎమ్మెల్యే పై సరిపోని వ్యక్తులు ఇలాంటి పాల్పడుతున్నట్లు పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టులపై దాడులను ప్రోత్స హించే సంస్కృతి కం లేదని, నిందితులు ఎవరైనా శిక్షించాలని పోలీసులను కోరారు.

జర్నలిస్టు దేవప్రసాద్ మృతికి అనంత సంతాపం

అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో

ప్రముఖ జర్నలిస్టు దేవప్రసాద్ మృతికి వైఎస్ఆర్‌సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. సోమవారం రాత్రి అనంతపురం ప్రెస్ క్లబ్‌లో ప్రసాద్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. 30 సంవత్సరాలుగా జర్నలిజంలో ప్రసాద్ తనదైన ముద్ర వేసుకున్నారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. సిటీ కేబుల్‌లో తన జర్నలిజం ప్రస్తానాన్ని ప్రారంభించి అనేక మీడియా సంస్థల్లో పని చేశారని గుర్తు చేసుకున్నారు. జెమిని టీవీలో పని చేసిన తర్వాత తన పేరు ముందు జెమిని ప్రసాద్ పేరు గడించారని తెలిపారు. అనారోగ్యంతో ప్రసాద్ మృతి చెందడం బాధాకరమని అన్నారు. అనంతతోపాటు నగర మేయర్ మహ్మద్ వసీం, వైఎస్ఆర్‌సిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ నివాళులర్పించారు.

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

జర్నలిస్టు దేవప్రసాద్ మృతికి అనంత సంతాపం

మృతదేహానికి నివాళులర్పిస్తున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, నగర మేయర్ వసీం తదితరులు

ప్రసాద్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, తదితరులు

అనంతపురము, జనవరి 6 : ప్రముఖ జర్నలిస్టు దేవప్రసాద్ మృతికి వైఎస్ఆర్సిపి అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. సోమవారం రాత్రి అనంతపురం ప్రెస్ క్లబ్ లో ప్రసాద్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. 30 సంవత్సరాలుగా జర్నలిజంలో ప్రసాద్ తనదైన ముద్ర వేసుకున్నారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. సిటీ కేబుల్ లో తన జర్నలిజం ప్రస్తానాన్ని ప్రారంభించి అనేక మీడియా సంస్థల్లో పనిచేశారని గుర్తు చేసుకున్నారు. జెమినీ టీవీలో పనిచేసిన తర్వాత తన పేరు ముందు జెమిని ప్రసాద్ గా పేరు గడిచారని తెలిపారు. అనారోగ్యంతో ప్రసాద్ మృతి చెందడం బాధాకరమని అన్నారు. అనంతతో పాటు నగర మేయర్ మహమ్మద్ వసీం, వైఎస్ఆర్సిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ నివాళులర్పించారు.

శ్రీ చైతన్య పాఠశాలలో బేటి సమన్-రెస్పెక్ట్ ది గర్ల్స్ కార్యక్రమం

బేటి సమన్-రెస్పెక్ట్ ది గర్ల్స్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 6 ప్రభాతవార్త

ఆదిమూరక్తి నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో తొమ్మిదవ శాఖలో స్మార్ట్ లివింగ్‌ప్రోగ్రామ్‌లో భాగంగా బేటి సమన్-రెస్పెక్ట్ ది గర్ల్స్ కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. శ్రీచైతన్య స్కూల్ ఏజిఎం సుబ్బారెడ్డి పాల్గొని బేటి సమన్ అనగా ఆడపిల్లలను మగపిల్లతో సమానంగా చూడాలని, ఆడపిల్లలు మన కుటుంబానికి సమాజా నికి గుండె లాంటి వారని, ఒక అమ్మగా ఒక నాయకురాలిగా వారిని శక్తివం తంగా చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శాంత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ తిరుమలేశ్వ రరెడ్డి, డీన్ గంగాధర్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ దీప, బతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్పుల బాలకృష్ణకు నివాళులు

నివాళులు అర్పిస్తున్న నాయకులు

అనంతపురం న్యూటౌన్, జనవరి 6 ప్రభాతవార్త

నగరంలోని ఉపాధ్యాయ భవన్‌లో ఏపిటిఎఫ్ 1938 ఫౌండర్, ఎపిటిఎఫ్ ఉద్యమ సంఘ స్ఫూర్తి ప్రధాత మార్పు బాలకృష్ణ 12వ వర్ధంతి సందర్భంగా అనంతపురం జిల్లా ఏపిటిఎఫ్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస నాయక్, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కుల శేఖర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రఫి, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన అంకె ఈశ్వర య్య

అనంతపురం ఓల్డ్ టౌన్ జనవరి 6 ఆంధ్రప్రదేశ్ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గా అనంతపురం నగరానికి చెందిన జనసేన నాయకుడు అంకె ఈశ్వరయ్య ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం విజయవాడలోని స్థానిక బీసీ సంక్షేమ భవనములో ప్రభుత్వ ఎంఎల్ఏ ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ల బుజ్జమ్మ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ గా జనసేన పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య ప్రమాణ స్వీకారం చేశారు . ఈ సందర్భంగా అంకె ఈశ్వరయ్య మాట్లాడుతూ వాల్మీకి బోయల అభ్యున్నతికి వాల్మీకి బోయల ఆర్థిక అభ్యున్నతికి పాటుపడతానని , వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే రకంగా ప్రభుత్వంతో కలిసి కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీకాంత్ రెడ్డి, రాయదుర్గం నియోజకవర్గ ఇన్చార్జ్ మంజునాథ గౌడ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు జగదీష్, మూలి శ్రీకాంత్ రెడ్డి, దావూద్, అశ్వర్థ్ ,హరి, తాతయ్య, నజీర్ భాష, దూద్ వలి, నాయకులు పాల్గొనడం జరిగిం ది .

2025 పిల్లల పండుగ 5 బ్రోచర్లు ఆవిష్కరణ

బ్రోచార్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం అనంత బాలోత్సవం

అనంతపురం క్లక్ టవర్,డిసెంబర్ 6,ప్రభాతవర్త :అనంత బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14 15 16 తేదీల్లో నిర్వహిస్తున్న అనంత బారోత్సవం 2025 పిల్లల పండుగ 5 బ్రోచర్లను అనంత బాలోత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు డీఈవో ఎం ప్రసాద్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. సోమవారం డీఈఓ కార్యాలయంలో నిర్వహించిన బ్రోచర్ల ఆవిష్కరణ లో డీఈవో ప్రసాద్ బాబు మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి పిల్లలకు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి అనంత బాలోత్సవం ఎంతగానో దోహదపడుతు న్నాయని తెలిపారు. జిల్లాలో ఐదోసారి పిల్లల పండుగ నిర్వహించడం అభినందనీయం అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పిల్లల పండుగకు హాజరై తమ సృజనాత్మకతకు పెంపొందించుకోవాలని సూచించారు. అనంత బాలా ఉత్సవ కమిటీ కార్యనిర్వహక కార్యదర్శి వి సావిత్రి, కోశాధికారి ఎస్ జిలాన్ మాట్లాడుతూ పిల్లల పండుగ అనంతపురం ఆర్ట్స్ కళాశాల ఎగ్జిబిషన్ గ్రౌండ్లో మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాల్గొనే విద్యార్థులు తమ పాఠశాలల ద్వారా రిజిస్ట్రేషన్లు చేసుకుని కమిటీకి పంపించాలని కోరారు. మొత్తం 62 ఈవెంట్స్ అకాడమిక్, కల్చరల్ జూనియర్స్ సీనియర్స్ విద్యార్థులకు ఈవెంట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ కార్యాలయం ఏడి ఆదినారాయణ, అనంత బాలోత్సవ కమిటీ నాయకులు ఎల్ ఆర్ రమణ, పరమేష్, చంద్రిక, అశ్విని, సురేష్, సిద్దు, గిరి, భీమేష్, సాయి, అజయ్

ఆంధ్రప్రదే

04ATP06_04ATP06.qxd 06-01-2025 PM 10:59 Page 1

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అర్జీతో వెళ్లిన మడకశశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

- తన సొంత గ్రామ సమస్యలను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వివరించిన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి సమస్యలు వివరిస్తున్న మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

సమావేశంలో మాట్లాడుతున్న మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

శింగనమల, జనవరి 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు అర్జీతో వెళ్లారు. సామా న్యుడిలా వెళ్లి జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వినతిపత్రం అందజేసి తన సొంత గ్రామ సమస్యలను వివరించారు. తమ సొంత గ్రామం అలంకరాయుని పేట గ్రామంలో అనేక సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపాలని ఆయ న కోరారు. గ్రామంలో అంతర్గత రోడ్లు, మురికి కాలువ వ్యవ స్థను కొత్తగా ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు.

అలంక రా యుని పేట గ్రామం నుంచి సలకం చెరువు గ్రామానికి వెళ్లడానికి మధ్యలో వంక ప్రమాద కరంగా ఉండటంతో విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బం దిగా మారిందని, వంకపై కల్వర్టు నిర్మించాలని కోరారు. గ్రామంలో బస్‌షె ల్టర్ నిర్మించాలని ఉపాధిహా మీ పథకం కింద ఉద్యాన వన పార్కు ఏర్పాటు చేసి గ్రామాభివృద్ధికి చేయూ తనందించాలని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లా డుతూ.. సొంత గ్రామ అభివృద్ధి కోసం ఒక సాదారణ పౌరుడిలా గ్రీవెన్స్‌కు రావడం స్ఫూర్తి దాయకమని ఆయన కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే బం డారు శ్రావణి మాట్లాడుతూ.. అలంకరాయుని పేట గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసు కుంటామని ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు హామీ ఇచ్చారు.

కరువు బృందానికి పంట నష్టం గురించి అధికారులు స్పష్టంగా తెలపాలి

- ఎమ్మెల్యే పరిటాల సునీత

వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

కనగానపల్లి జనవరి 6 ప్రభాతవార్త

మంగళవారం నుంచి శ్రీ సత్య సాయి జిల్లాలో కరవు బృందం పర్యటించనున్న నేపథ్యంలో రైతులు వాస్తవ పరిస్థితులను వెల్లడించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మండల పరిధిలోని ముత్తవకుంట్ల పంచాయతీ తల్లిమడుగుల గ్రామ సమీపంలో హంద్రీ నీవా సాగునీటి ప్రధాన కాలువ పరి ధిలో వందల ఎకరాలలో సాగుచేసిన వేరుశెనగ పంటను సోమవారం ఆమె పరిశీలించారు. రైతులు రామాంజనేయులు, సుబ్బయ్య, హరిజన సూర్యనారా యణ, నేసే సరస్వతి అనే రైతుల పొలాలలో వేరుశెనగ పంటను పరిశీలించారు. పంట పైకి బాగా పచ్చగా కనిపించినప్పటికీ లోపల వేరుశెనగ కాయలు లేకపోవడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎందుకు ఇలాంటి పరిస్థితి ఉందన్నది వ్యవసాయ శాఖ అధికారులనడిగి పరిటాల సునీత తెలుసు కున్నారు. వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ చలి ప్రభావం ఎక్కువగా ఉండటం నేపథ్యంలో... పంటలపై తీవ్ర ప్రభావం పడుతోందని అభిప్రాయపడ్డారు. మరోవైపు కంది పంటకు మచ్చ తెగుళ్లు వ్యాపించి దిగుబడిపై ప్రభావం చూపుతోందని రైతులు అన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి పంటలు సాగు చేస్తున్నారని.. ఇలాంటి సమయంలో.. దిగుబ డి లేకపోవడం.. అలాగే తెగుళ్ల వ్యాపించి రైతులు నష్టపో కూడదన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతమున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యం లో కార్యాల యాలు వదిలి పంట పొలాలను పరిశీలించాలని.. అక్కడి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని అన్నారు. వేరుశనగ పంటపైకి పచ్చగా ఉన్నప్పటికీ లోపల వేళ్లలో వేరుశెనగ కాయలు ఉత్పత్తి కావడం లేదన్నారు. రైతులు ఎక్కడ నష్టపోవడానికి వీలులేదని వారు ఇప్పటికే అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు. మరోవైపు ఈ ఏడాది కరవు పరిస్థితుల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని.. ప్రస్తుతం కేంద్ర కరువు బృందం జిల్లాలో పర్యటిస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జిల్లాలో జరిగిన నష్టం గురించి కేంద్ర బృందానికి సరిగా వివరాలను అందించాలని అధికారులకు, రైతులకు సూచించారు. జిల్లాలో నష్టపోయిన ప్రతి ఎకరానికి తగిన పరిహారం అందాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సునీత అభిప్రాయపడ్డారు. రైతులు అధికారులు అందుకు సంబంధించిన సరైన నివేదికను కేంద్ర కరువు బృందం ముందు ఉంచాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కనగానపల్లి, రామగిరి మండలాల కన్వీనర్లు యాతం పోతులయ్య, సుధాకర్, సర్పంచ్ రామాంజనేయులు అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అంతరించిపోతున్న పెద్దకాలువ

60 మీటర్ల నిర్మాణ పనులకు రూ.25 లక్షల నిధులా..?

నిర్మాణ పనుల్లో పెద్దకాలువ కాస్త డ్రైనేజీ కాలువగా మారబోతున్న దృశ్యం

పామిడి, జనవరి 06 ప్రభాతవార్త

పట్టణ నడిబొడ్డున ఉన్నటువంటి పెద్దకాలువ పూర్తిగా కనుమరు గవుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పెద్దకాలువ దాదాపు 40 లింకులు కాగా అందులో పారుతున్న నీటిలో అప్పట్లో రెండు లారీలను క్లీన్ చేస్తుండటం, ప్రజలు దుస్తులను ఉతకటం జరుగుతుండగా జాతీయరహదారి ప్రక్కనున్న పొలాలను రైతులు సాగు చేసుకుని పంటలు సైతం పండించుకుంటున్నట్లు తెలుస్తోంది. కాలక్రమేనా పెద్దకాలువ ఎక్కడికక్కడ ఆక్రమణ లకు గురవ్వటం ప్రభుత్వాలు మారుతున్న ప్రతిసారి పాలకులు తమ ఆలోచ నా విధానాలకు అనుగుణంగా అభివృద్ధి పేరుతో పెద్దకాలువను రూపాన్నే మార్చివేశారన్నది జగమెరిగిన సత్యం. గత కాంగ్రేష్ ప్రభుత్వంలో పామిడి మేజర్ గ్రామపంచాయతీగా ఉన్నటువంటి పామిడిని కాస్త నగరపంచాయతీగా మార్పు చేయించిన నియోజకవర్గ ప్రజాప్రతినిది పెద్దకాలువ నిర్మాణ పనులకు దాదాపు రూ.1.25 కోట్ల నిధులను మంజూరు చేయించారు దీంతో సంబందిత కాంట్రాక్టర్ కాలువ కింద బెడ్డింగ్ వేయించి పైపులను అమర్చగా మురుగునీరు ముందుకెళ్ళకుండా స్తంభించిపోవటం కారణంగా పైపులన్నింటి తొలగించటం అందరికీ తెలిసిందే. తదనంతరం వైసీపీ ప్రభుత్వంలో నరగపంచాయతీని తిరిగి గ్రామపంచాయతీగా చేయటం ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వంలో గ్రామపంచాయతీ అధికారిగా, మండల అధికారులుగా బాద్య తలు చేపట్టిన అధికారులు సైతం బిసిసిరోడ్డులో ఆక్రమణలు తొలగించటం, డ్రైనేజీ కాలువల వెలికితీత అంటూ ఇష్టారాజ్యంగా పనులను చేయించి చివరా ఖరుకు వాటిని మద్యలోనే నిలిపివేయటం పట్ల ఆరోపణలు గుప్పుమంటు న్నాయి. ఇదేక్రమంలో పెద్దకాలువను మొదటి నుండి ఆఖరి వరకూ పరిశీలి ంచి ఆక్రమణలను తొలగించి కాలువను పరిరక్షించాల్సిన అధికారులు ఆదిశగా చర్యలు చేపట్టకుండా పోలీస్‌స్టేషన్ స్థలాన్ని దానికి ఆనుకుని ఉన్నటువ ంటి మైనర్ ఇరిగేషన్ కాలువను కేవలం 60 మీటర్ల మేర క్లీన్ చేయించి అభివృద్ధి పేరు తో ఒకేచోట దాదాపు రూ.25 లక్షల నిధులను వెచ్చించి పనులను చేయిస్తుండటంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిభం దనల మేరకు గ్రామ పంచాయతీలో ఏవైనా పనులను చేప టాలంటే రూ.లక్షకు మించి నిధు లను ఖర్చు చేయాల్సిన పనులకు టెం డర్లను పిలువాల్సిన అధికా రులు తమకవేమీ పట్టనటున్న వ్యవహరిస్తూ టెండర్లను పిలువకుండానే రూ. 25 లక్షల నిధులతో పనులను చేయిస్తుండటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైందన్నది పలువురి వాధన. ఇప్పటికైనా జిల్లా ఉన్నతా ధికారులు స్పందించి పెద్దకాలువ మొదటి నుండి ఆఖరు వరకూ విస్తీర్ణం ఎంత, ఎక్కడెక్కడ కాలువ ఆక్రమణలకు గురైందన్నది పరిశీలించి కాలువను పరిరక్షిస్తూనే పోలీ స్‌స్టేషన్ స్థలం దానికి అనుకుని ఉన్నటు వంటి మైనర్ ఇరిగేషన్ కాలువ రూపురేఖలను మార్చివేస్తూ డ్రైనేజీ కాలువలా ఎందుకు నిర్మాణ పనులను చేపడుతున్నారు.. రూ.25 లక్షల నిధు లతో చేపడు తున్న కాలువ నిర్మాణ పనులకు టెండర్లను పిలి చారా.. టెండర్లను పిలువ కుంటే ఎందుకు పిలువలేదు.. టెండర్ల ను పిలువకుండా నిర్మాణ పనులను చేపట్టవచ్చా అన్నటు వంటి వివరాలను వెల్లడించాల్సిన అవసరం ఎంతైనా వుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ప్రతి అర్జీ నిర్ణీత సమయానికి పరిష్కరించడానికి కృషి చేస్తాం

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, కలెక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జనవరి 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌తో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆమె పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం మీద నమ్మకంతో అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి వారికి సమర్పించిన సమస్యలను అర్జీ రూపంలో అందించారని, ఇచ్చిన ప్రతి అర్జీ నిర్ణీత సమయానికి పరిష్కరి స్తామని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భూ అక్రమాలకు సంబంధి ంచిన ఫిర్యా దులు అధికంగా రావడం జరిగిందని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారి భూములపై అధిక సమస్యలు వచ్చాయని, గతంలో తెలుగుదేశం హయాంలో మొదలు పెట్టిన ఎన్నో అభి వృద్ధి కార్యక్రమాలను వైకాపా ప్రభుత్వం నిలిపివేసిందని ఆమె విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆది నారాయణ, మాజీ జడ్పిటిసి శాలిని, చితంబరదొర, జిసి బాబు, గుర్రం లక్ష్మినారాయణ, సి.వెంకటేష్, శింగనమల ఆయ కట్టు సంఘం అధ్యక్షులు బోయ సత్యనారాయణ, నిదనవాడ చెంద్రాయుడు, పట్నం నగేష్, చిన్న ఆంజినేయులు, నాగముని, చిన్నజలా లపురం సుధాకర్, కాయల రమణ యాదవ్, మాసుల్ చంద్రమోహన్, రాజశేఖర్ యాదవ్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భారీగా కర్నాటక మద్యం పట్టివేత

- ఐదుగురు వ్యక్తులు అరెస్ట్ రెండు వాహనాలు సీజ్

మద్యం వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై

ఓబుళదేవరచెరువు, జనవరి 6, ప్రభాతవార్త : మండల పరిధిలోని మహ్మదాబాద్ క్రాస్ వద్ద రెండు వాహనాల్లో భారీ మొత్తంలో తరలిస్తున్న కర్నాటక మద్యాన్ని పట్టుకుని ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ..... కర్నాటక మద్యంపై ప్రత్యేక నిఘా ఉంచాలన్న జిల్లా ఎస్పీ వి రత్న ఆదేశాల మేరకు పుట్టపర్తి డిఎస్పీ విజయ్‌కుమార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేంద్రారెడ్డి సూచనల మేరకు మహ్మదాబాద్ క్రాస్ వద్ద ఆదివారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో కర్నాటక వైపు నుండి వచ్చిన ఒక సుమో, మరో కారు తనిఖీ చేయగా 25 బాక్సుల్లో 90 మిల్లీల 2400 విస్కీ, 17 అట్టపెట్టల్లో 90 మిల్లీల 1632 సిల్వర్ కప్ ప్యాకెట్లు, మరో రెండు బాక్సుల్లో 90 మిల్లీల 192 విసీ 3 ప్యాకెట్లు మొత్తం 44 బాక్సుల్లో 4264 ప్యాకెట్లు భారీ మొత్తంలో మద్యం పట్టుకున్నామన్నారు. మద్యాన్ని స్వాధీనం చేసుకుని రెండు వాహనాలను సీజ్ చేసి మద్యం తరలిస్తున్న ఐదుమంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి వెల్లడించామన్నారు. మండల పరిధిలో ఎక్కడైనా అక్రమ మద్యం, గంజాయి, మట్కా, గ్యాంబ్లింగ్ ఇతర అసాంఘిక కార్యకలాపాలాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసకుంటామని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

స్థలం గవిమఠానిది..ఆదాయం గ్రామ పంచాయతీది..!

- ప్రతి సోమవారం మఠం ఆవరణంలో కొనసాగుతున్న గొర్రెల, మేకల సంత - సంత నిర్వహణతో అపరిశుభ్రంగా మారుతున్న మఠం ఆవరణం, పరిసరాలు - వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించే అవకాశం ఉన్నా స్పందన కరువు - సోమవారాల్లో మఠంలో సిద్ధేశ్వరస్వామి ఆలయానికి తగ్గుతున్న భక్తుల సంఖ్య

గవిమఠం ఆవరణంలో సోమవారం జరిగిన గొర్రెల మార్కెట్ కిటకిటలాడుతున్న దృశ్యం

విక్రయం కోసం వివిధ వాహనాల్లో గొర్రెలు, మేకలు తీసుకొచ్చిన దృశ్యాలు

ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త

సొమ్మొకడిది..సోకొకడిది అన్నట్లు తయారైంది ఉరవకొండలో మేజర్ గ్రామ పంచాయతీ తీరు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠం ఆవరణంలో గొర్రెలు, మేకల సంత కొనసాగు తోంది. సంతలో రాష్ట్రనలుమూలల నుండే కాకుండా కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాల నుండి వివిధ వాహనాల్లో వ్యాపారులు తరలివచ్చి గొర్రెలు, మేకల క్రయ విక్రయాలు జరుపుతుంటారు. గొర్రెల, మేకల క్రయ విక్రయదారుల నుండి మేజర్ పంచాయతీ సుంకం వసూళు చేసుకొంటోంది. సుంకం వసూళ్లకు ప్రతి ఏడాది ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే టెండర్లు నిర్వహించి ఏడాది కాలానికి సంబంధించిన సుంకం మోత్తాన్ని టెండర్‌దారుల నుండి ముందుగానే వసూళు చేసుకొంటోంది. ఇదంతా బాగానే ఉన్నా గొర్రెల, మేకల సంత నిర్వహి ంచుకోవడానికి స్థలం ఇస్తున్న గవి మఠ సంస్థానానికి మాత్రం ఒక్క పైసా ఆదాయం లేకపోగా ప్రతి సోమవారం నిర్వహించే సంత కారణంగా మఠం ఆవరణం మోత్తం చెత్తాచెదారం,

వ్యర్థాలతో నిండిపోయి కంపుకొడుతోంది. గ్రామ సంత తరువాత గ్రామ పంచాయతీ తూతూమ ంత్రంగా మాత్రమే క్లీనింగ్ పనులు కొనసాగిస్తోందని గవిమఠం ఆవరణంలో వ్యాపా రాలు నిర్వ హించుకునేవారు, మఠం భక్తులు వాపో తున్నారు. సంత ద్వారా ఆదాయం పొందే గ్రామ పంచాయతీ ఎక్కడైనా పంచాయతీ స్థలంలో సంత నిర్వహించుకొని ప్రతిఫలం పొందాలని ఇలా మఠం ఆవరణంలో సంత నిర్వహించి ఆవరణాన్ని దుర్వాసన, అపరిశుభ్రం చేయడం సరైంది కాదని చెబుతున్నారు. కాగా గతంలో గొర్రెల, మేకల సంతను వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించి తద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీ, వ్యవసాయ మార్కెట్ యార్డు చెరో సగం పంచుకునేలా చేసిన ప్రతిపాదనలకు ఆమోదం కూడా లభించింది. అయితే మేజర్ గ్రామ పంచాయతీ కరోనా విపత్కర సమయంలో మాత్రమే కొన్ని నెలలు గొర్రెలు, మేకల సంత వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించి ఆ తరువాత నుండి షరా మామూలే అన్న చందంగా సంతను మఠం ఆవర ణంలోనే నిర్వహిస్తూ ఆదాయం కూడా పంచాయతీనే తీసుకొం టుండటం విమర్శలకు తావిస్తోంది. కాగా వ్యాపారుల నుండి ముక్కుపిండి సుంకం వసూళు చేసే సుంకం వసూళ్ల టెండర్‌ను దక్కించుకున్న కాంట్రాక్టర్ వ్యాపారులకు కనీసం తాగునీరు, నీడ సౌకర్యం కూడా కల్పించడంలేదన్న విమర్శలు అధికంగా ఉన్నాయి. గవిమఠం ఆవరణ ంలో గొర్రెల, మేకల సంత నిర్వహించడంవల్ల సోమవారాన్ని ఎంతో పవిత్ర ంగా భావించి మఠం లోని గవిసిద్ధేశ్వరస్వామి వారిని దర్శిం చుకోవడానికి కూడా వెళ్లలేని పరిస్థి తులు నెలకొం టున్నా యని భక్తులు వాపో తున్నారు. ఇప్పటికైనా మేజర్ పంచాయతీ అధి కారులు స్పందించి గొర్రెలు, మేకల సంతను వ్యవసాయ మార్కెట్ యార్డులు నిర్వహించడానికి చర్యలు చేపట్టాల్సి ఉంది.

పిఏబిఆర్ కుడి కాలువకు నీటి వేగం తగ్గింది

- ధర్మవరం ప్రాంతానికి నీరు అందకపోతే.. రాప్తాడుకు ఎలా అందుతుంది - అన్ని ప్రాంతాల చెరువులకు నీరు అందాల్సిందే - అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

నీటి ప్రవాహాన్ని పరిశీలించి అధికారులతో నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, జనవరి 6 ప్రభాతవార్త

పిఏబిఆర్ కుడి కాలువ కింద నిర్దేశించిన అన్ని చెరువులకు నీరు అందాల్సిందేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ధర్మవరం నియోజకవర్గంలో చివరి చెరువు నుంచి నీరు అందిస్తున్న నేపథ్యంలో నీటి వేగం తగ్గిందని పలువురు రైతులు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో అధికారులతో ఆమె మాట్లాడారు. ఈ ఏడాది సంవృద్ధిగా నీరు ఉన్న నేపథ్యంలో అన్ని చెరువులకు నీరు అందా ల్సిందేనని ఆమె స్పష్టం చేశారు. ఇప్ప టికే రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని నిర్దేశిత చెరువులు అన్నింటికీ నీరు అందించాలని తీసుకున్న విషయం గురించి ప్రస్తావించారు. ప్రస్తుతం ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి మండలంలోని చివరి చెరువు నుంచి నీరు అందిస్తున్నారని, అయితే నీటి వేగం తగ్గడంపై ఆమె ఆరా తీశారు. ప్రస్తుతం ధర్మవ రం నియోజకవర్గం లోని చెరువులకు వెళ్లే నీటి ప్రవాహం తగ్గితే ఇంక రాప్తాడు నియోజకవర్గంలో నిర్దేశిత చెరువుల న్నింటికీ నీరు ఎలా అందిస్తారని గుర్తు చేశారు. ఎందుకు నీటి ప్రవాహం తగ్గిందని, కేటాయింపులు ఉన్నా కూడా ఎందుకు ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని ఆమె అధికారులతో చర్చించారు. అనుకున్న ప్రకారం అన్ని చెరువులకు నీరు అందించాల్సిందేనని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

- వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జనవరి 6 ప్రభాతవార్త

జిల్లాలో ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలను సకాల ంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశిం చారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరె న్స్‌హాల్‌లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద డ్వా మా పిడి, ఎంపిడిఒలు, ఏపిడిలు, ఏపిఎంలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులపై నిత్యం అధికారుల పర్యవేక్షణ వుండాలన్నారు. వారం వారం వారికి కేటాయిస్తున్న లక్ష్యాలను ఆ వారంలోపే పూర్తి చేసేం దుకు క్షేత్రస్థాయి సిబ్బంది చొరవ చూపాలన్నారు. మెటీరియల్ కాంపోనెంటు 200 కోట్ల రూపాయలకు పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వారం జరిగే సమీక్షల్లో, ముఖ్యాంశాలపై జిల్లా కలెక్టర్‌కు టాకింగ్ పాయింట్స్ అందించాలని, అదేవిధంగా సంబంధిత పనులపై ఇతర జిల్లాలో పురోగతి ఎలా వుందో కూడా శాఖాధికారులు తెలపాలన్నారు. జిల్లాలో విడపనకల్లు, బికెఎస్, కూడేరు. రాప్తాడు, తదితర మం డలాలు ఉపాధి హామీ పనుల పురోగతి లో వెనుకబడి వున్నాయన్నారు. ఆ మండలాలు వచ్చే వారంలోపు పురోగతిలోకి వచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చూపినప్పుడు సిసి రోడ్లు, ఫారంఫండ్స్, రూఫ్‌టాప్ వాటర్ హార్వెస్టింగ్‌లలో ప్రథమ స్థానంలో కొనసాగుతున్నామని కమ్యూనిటీ సోక్‌పిట్స్‌లో తృతీయ స్థానంలో వున్నామన్నారు. మిగిలిన పనుల్లో సైతం ప్రథమ స్థానంలో వచ్చేలా జిల్లా అధికా రులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ లక్ష్యాన్ని సాధించే దిశగా క్షేత్ర అధికారు లకు దిశా నిర్దేశం చేయాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో డ్వామా పిడి సలీంబాష, హౌసింగ్ పిడి శైలజ, పిఆర్ ఎస్ఇ జహీర్ అస్లాం. ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కార్పోరేషన్ ఛైర్మెన్ డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించిన ప్రభుత్వ విప్ కాలవ

కార్పోరేషన్ ఛైర్మెన్ డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, జనవరి 06 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం కురుబ, కార్పొరేషన్ ఛైర్మన్ డైరెక్టర్లను నియమించడంతో సోమవారం విజయవాడ లోని బీసీ సంక్షేమ భవనం నందు రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాయదుర్గం జనసేన ఇన్చార్జ్ మంజునాథ గౌడ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మీ మీద ఎంతో నమ్మకం ఉంచి ఈ కార్పొరుషన్ కు ప్రతినిధులుగా నియమించడం జరిగిందన్నారు కావున ప్రతి ఒక్కరూ ఎంతో బాధ్యతగా పనిచేసి ఆయా కార్పొరేషన్ల ద్వారా తమ సామాజిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ నేపథ్యంలో రాయదుర్గం నియోజకవ ర్గం నుండి కురుబ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మాన్వి దేవేంద్రప్ప, డైరెక్టర్‌గా జనసేన ఇన్చార్జ్ మంజునాథ గౌడ్‌లు ప్రమాణ స్వీకారం అనం తరం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసు ల ను, డి.హిరేహాల్ మండల కన్వీనర్ హను మంతరె డ్డీలు శుభాకాంక్షలు తెలిపి శాలువ, పూలహారాలతో సత్కరించారు.

అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్టు దేవప్రసాద్ మృతి

దేవప్రసాద్ ఫైల్ ఫోటో

అనంతపురము, జనవరి 6 (ప్రభాత వార్త బ్యూరో)

నగరంలో దాదాపు 30 సంవత్సరాలుగా మీడియా రంగంలో నిమగ్నమైన ప్రముఖ సీనియర్ పాత్రికేయులు నందినేని దేవప్రసాద్ (67) అనారోగ్యంతో చివరి శ్వాస వదిలారు. కొన్ని రోజులుగా నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన సోమవారం సాయంత్రం అసువులు బాశారు. 1995లో సిటీ కేబుల్ పాత్రికేయునిగా వృత్తిలోకి వచ్చిన ఆయన, 1996 నుండి తేజ టీవీ, జెమినీ విలేకరిగా దాదాపు 20 సంవత్సరాలు పాటు కొనసాగారు. ఆ సంస్థ మూతపడడంతో కొన్ని ఇతర చానల్స్ లో పనిచేశారు. 1983లో తెలుగు విద్యార్థి విభాగంలో కీలకంగా పనిచేసిన ప్రసాద్, ఆ తర్వాత తెలుగు యువతలో కీలక పదవి నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం తన ఆస్తులను పణంగా పెట్టి విలువైన తన ఆస్తులను పోగొట్టుకున్నారు. విలువల కోసం కోట్ల రూపాయలను తృణప్రాయంగా త్యజించారు. అవివాహితుడైన ఆయనకు సమీప బంధువులు ఎవరూ లేకపోవడంతో మంగళవారం ఉదయం పాత్రికేయులే అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

ఆర్ టి వి నాయుడు, సీనియర్ జర్నలిస్టు శ్రీరాములు, వీడియో జర్నలిస్టు సుధాకర్, కేశవ, తదితరులు ప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ సేవలందించారు. ప్రసాద్ పార్తివదేహాన్ని సోమవారం రాత్రి అనంతపురం ప్రెస్ క్లబ్ కు తరలించి సంఘర్షకుల కోసం ఉంచారు. ఈ సందర్భంగా దేవ ప్రసాద్ నేత్రాలను దానం చేస్తూ ప్రెస్ క్లబ్ కమిటీ నాయకులు నిర్ణయం తీసుకున్నారు. అనంతపురం ప్రెస్ క్లబ్ అంటేనే దేవ ప్రసాద్ గుర్తొచ్చే వారని, ప్రెస్ క్లబ్ కి ఆయన పెద్దదిక్కుగా ఉంది పెద్దాయన అనిపించుకున్నారని పలువురు సీనియర్ జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తీవ్ర సంతాపం దేవ ప్రసాద్ మృతి పట్ల